క్లుప్తంగా

ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

దేవరకొండ: ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్, యలమల గోపిచంద్, లింగాల రాకేష్, శ్రీకాంత్, ఈశ్వర్, హేమ సుందర్, అమితేష్, సైదులు, సిద్దు తదితరులున్నారు.

అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సులు

మిర్యాలగూడ టౌన్: తమిళనాడులోని అరుణాచాలం గిరి ప్రదక్షిణకు మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి ఈనెల 19వ తేదీన ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్టు డిపో డీఎం బొల్లెద్దు పాల్ తెలిపారు. సోమవారం డిపోలోని తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పౌర్ణమికి సూపర్ లగ్జరీ బస్సులను అరుణాచలానికి నడిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు మిర్యాలగూడ డిపోలో ఆన్‌లైన్ టికెట్ల విక్రయాలు కూడా ప్రారంభించామన్నారు. పెద్దలకు రూ.4 వేలు, పిల్లలకు రూ.2,400 చెల్లించి టికెట్లు కొని గిరి ప్రదక్షిణతో పాటు మార్గమధ్యంలో కాణిపాకం వినాయకుడి టెంపుల్, కంచి దేవాలయం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం తిరిగి 22న మిర్యాలగూడ డిపోకు బస్సులు చేరుకుంటాయన్నారు. పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ డీఎం సెల్ : 9959226308, ఆర్టీసీ సీఐ సెల్: 7382833790, శ్రీనివాస్ సెల్ :8106688736, మహేష్ సెల్ : 9000634252 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



సతీష్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

పెద్దవూర: మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు టి.సతీష్ బదిలీ అయ్యారు. దీంతో సోమవారం ఆయన తోపాటు ఆయన సతీమణిని గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేదరి దేవేందర్, అంగన్‌వాడీ టీచర్ మేకల పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు

చర్చి రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణానికి ప్రధాన రోడ్డుగా మారిన చర్చి రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు పలువురు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి ప్రతం అందజేసిన వారిలో పలువురు చర్చిబజారు వాసులు ఉన్నారు.

ప్రిన్సిపాళ్లపై చర్యలు తీసుకోవాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

దేవరకొండ, డిండి: డిండి మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఆర్సీఓపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ కోరారు. సోమవారం నల్లగొండలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సూర్యతేజ, శంషోద్దీన్, అనిల్, శ్రీరామ్, వినయ్ ఉన్నారు.

వైద్యున్ని నియమించాలి

మిర్యాలగూడ అర్బన్: ఏరియా ఆస్పత్రిలో దంత వైద్యుడిని నియమించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరథ్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు చేగొండి మురళియాదవ్, గనముల నాగరాజు, సురేష్, అంజి, ఎల్లయ్య, సుకుమార్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల పట్టాలు ఇప్పించాలి

చందంపేట: డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలు ఇప్పించాలని మండలంలోని గాగిళ్లాపురం గ్రామస్తులు కోరారు. సోమవారం గాగిళ్లాపురంలో నిర్వహించిన లబ్ధిదారుల సమావేశంలో పలువురు మాట్లాడారు. డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద మంచినీరు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చిరస్మరణీయుడు.. వైఎస్సార్

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్
- ఘనంగా వైఎస్సార్ జయంతి



మిర్యాలగూడలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

మిర్యాలగూడ: ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల గుండెల్లో నిలిచిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి 75వ జయంతిని సోమవారం మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ కాలనీలోగల వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ సంక్షేమ పాలనను ఎన్నటికీ ప్రజలు మరువలేరన్నారు. రైతులకు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104సేవలు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్యగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొంగరాల కిరణ్, హరితేజ, మట్టయ్య, మహేష్, రామనాథం, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పీఏపల్లి మండలంలో..

పెద్దఅడిశర్లపల్లి: మండలంలో పలు గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన 108, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సంక్షేమ పథకాలను దేశంలోనే ఏ ముఖ్యమంత్రీ చేయలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు పల్లె సత్యనారాయణగౌడ్, ధర్మారెడ్డి, సిరసువాడ శ్రీను, కొండల్, లింగయ్య, వెంకటయ్య, రాంబాబు, కుంచకూరి శేఖర్, వెంకన్న, కృష్ణయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



పీఏపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మిర్యాలగూడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



కొండమల్లేపల్లిలో కేక్ పంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. అనంతరం అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, జగదీష్ పటేల్, బొడిగె శంకర్‌గౌడ్, గంధం సురేష్, రాములునాయక్, వరికుప్పల శ్రీను, పెద్దిశెట్టి, సుధాకర్, భీమ్‌సింగ్, బొడ్డుపల్లి మల్లయ్య, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

హాలియా: మహానేత, దివంగత సీఎం వైఎస్సార్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలో దివంగత సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. పేదల పెన్నిధి, రైతుపక్షపాతి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, మైనార్టీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మైనోద్దీన్, పాండునాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, నాయకులు చెరుపల్లి ముత్యాలు, గడ్డం రమణయ్య, గౌస్, నామిని సుధాకర్, పల్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.



హాలియాలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మున్సిపల్ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులతో మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నుంచి బయోమెట్రిక్ విధానం అమలు చేయబడుతున్నందున ప్రతి ఒక్క ఉద్యోగి సమయానుకూలంగా కార్యాలయానికి రావాలన్నారు. ఉద్యోగులంతా డ్రెస్ కోడ్ పాటిస్తూ కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది కృషిచేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ సందర్శన..

అనంతరం ఎమ్మెల్యే.. మిర్యాలగూడ మండల పరిధిలోని అవంతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. యార్డులో ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో మార్కెట్ సెక్రెటరీకి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో పనిచేసే ఉద్యోగుల లిస్ట్, రిజిస్టర్, మార్కెట్ యార్డు పూర్తి వివరాలను వెంటనే తీసుకోని క్యాంప్ కార్యాలయానికి రావాలని ఆదేశించారు.

పట్టుదలతో చదివితేనే ఉన్నత స్థాయికి..



విద్యార్థినులకు దుస్తులు, పెన్నులు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మేరీ

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులు పట్టుదలతో చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చుని మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మేరీ అన్నారు. దాత స్వయంపాకుల భద్రయ్యశర్మ సౌజన్యంతో ఒదించిన పెన్నులు, పుస్తకాలతో పాటు 15 మంది విద్యార్థినులకు రెండు జతల దుస్తులను మేరీ పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, సాల్మా, షిభా, నాగరాజు, వరలక్ష్మి, మధుసూధన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

మిర్యాలగూడ మండలం బాధలాపురం గ్రామానికి చెందిన హరితేజ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్‌చేతుల మీదుగా నోటు పుస్తకాలు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొంగరాల అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, గ్రామ కార్యదర్శి కోడిరెక్క శైలజ, రెడపంగ సునీత, ఆశా వర్కర్ అవురెండ్ల రాణి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చి రైతులను ఆదుకోండి



నాయబ్ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్: ఇచ్చిన హామీలు నెరవేర్చి రైతులను ఆదుకోవడంతోపాటు, ధరణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయబ్ తహసీల్దార్ జి.రామకృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు పోలెపల్లి గోవింద్‌రెడ్డి, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఊర్మిళ, ఉస్నం వెంకటేశ్వర్లు, కాంతారెడ్డి, లింగయ్య, సాయన్న, రవినాయక్, అంజమ్మ, రామకృష్ణ, సైదులు తదితరులున్నారు.

ఆకతాయిలు వేధిస్తే ఫిర్యాదు చేయండి



మాట్లాడుతున్న షీటీం ఏఎస్ఐ సబిత

మిర్యాలగూడ అర్బన్: విద్యార్థినులు పాఠశాలలు, కళాశాలలకు వచ్చి పోయే సమయాల్లో ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే వెంటనే 100 నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని షీటీం ఏఎస్ఐ సబిత అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అనంతరం మైనర్‌లు చేయకూడని పనులు.. అలా చేస్తే మైనర్ల తల్లిదండ్రులకు పడే శిక్షలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జయరాజన్, హెడ్‌మాస్టర్ సుజన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఐ ఆత్మహత్యపై విచారణ జరిపించాలి



నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యపై ముఖ్యమంత్రి స్పందించి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరశురాములు డిమాండ్ చేవారు. ఉన్నతాధికారుల వేధింపుల కారణంగానే ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపిస్తూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొడిరెక్క మల్లయ్య, దైద దేవయ్య, వెంకటయ్య, రవి, మంద సైదులు, ఈదయ్య తదితరులున్నారు.

మిర్యాలగూడ: అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కమిటీ సభ్యుడు బైరం నర్సయ్య కోరారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బైరం భిక్షం, పల్లా సుదర్శన్, బైరం దయానంద్ పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ



అడవిదేవులపల్లి : వృద్ధురాలు నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారి



త్రిపురారం : ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న డొంకతండా వాసులు

అడవిదేవులపల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం వివిధ మండలాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. అడవిదేవులపల్లిలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఎంపీడీఓ కరుణాకర్‌రావు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 77 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ తెలిపారు. వీటిలో 45 రెవెన్యూ శాఖకు, మిగిలినవి 32 పీఆర్ శాఖకు సంబంధించినవని పేర్కొన్నా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

హాలియాలో ఎనిమిది దరఖాస్తులు

హాలియా: అనుముల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎనిమిది దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సుజాత తెలిపారు. వీటిలో నాలుగు దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించారన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ మున్వర్‌అలీ, తహసీల్దార్ జయశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

త్రిపురారం: ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయకుండా తమకు పథకాలు అందకుండా చేసిన డొంకతండా గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని స్థానిక గిరిజనుకోరారు. ఈ మేరకు సోమవారం త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణికి తండాకు చెందిన గిరిజనులు మూకుమ్మడిగా వచ్చిన ఫిర్యాదు చేశారు. అలాగే త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భారీ పరిశ్రమ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో చేపట్టిన నూతన వరిపొట్టు బాయిలర్ హౌస్ నిర్మాణ పనులను నిలిపివేయాలని గ్రామానికి చెందిన ఇరిగి భిక్షం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ప్రజావాణిలో ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయ కుమారి, ఇన్‌చార్జి ఎంపీఓ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎంపీడీఓ రాంరెడ్డి కోరారు. సోమవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయలలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన 12, ఎంపీడీఓ పరిధిలో 18 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్: నకిరేకల్ పట్టణంలో ఈనెల 13, 14, 15 తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కుర్ర సైదానాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత కళాశాలలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు మణి, అనిల్, సిపాయి, కిరణ్, వెంకటేశ్, కార్తిక్, కవిత, ప్రసన్న, మురళి, నవ్య తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

త్రిపురారం: మండల కేంద్రానికి చెందిన తెలకపల్లి సైదులు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బచ్చలకూరి వెంకన్న, నగిరి శ్రీనివాస్, రమేష్, కమలహసన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు



పెద్దవూరలో రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ బీసన్న

పెద్దవూర: రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాగార్జునసాగర్ సీఐ బీసన్న హెచ్చరించారు. సోమవారం పెద్దవూర తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సరోజతో కలిసి రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు రేషన్ బియ్యాన్ని ఇవ్వకుండా ఎంతోకొంత ముట్టజెప్పి వారి నుంచి రేషన్ షాపులోనే కొనుగోలు చేసి దళారులకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. వినియోగదారులకు కాకుండా దళారులకు విక్రయిస్తే ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాలలో రేషన్ బియ్యం దందాలు చేసే వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ పి.వీరబాబు, డీటీ పావని, రేషన్ డీలర్లు సీహెచ్ వెంకటేశ్వర్లు, దారెడ్డి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ.. అవే వినతులు

- కలెక్టరేట్ ప్రజావాణికి పోటెత్తిన బాధితులు
- మండల స్థాయితోపాటు ఇక్కడ కూడా దరఖాస్తు ఇస్తున్న ప్రజలు



ఆస్పత్రుల్లో వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఐద్వా ప్రతినిధులు

నల్లగొండ: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజల నుంచి కలెక్టర్ నారాయణరెడ్డి వినతులు స్వీకరించారు. ఇటీవల కలెక్టర్ నారాయణరెడ్డి ప్రతి చిన్న సమస్యకు జిల్లా కేంద్రం వరకు ప్రజలు రావాలంటే ఆర్థికంగా భారంతోపాటు సమయం వృథా అవుతుందని భావించి గ్రామ, మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే ప్రజలు వారి సమస్యలపై గ్రామ, మండల కేంద్రాల్లో దరఖాస్తులు ఇచ్చినప్పటికీ జిల్లా కేంద్రంలో ఇస్తే బాగుంటుందనే ఉద్దేశంతో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి చాలా మంది పాత సమస్యలతోనే హాజరయ్యారు. ఇదే విషయాన్ని కలెక్టర్ కొందరు బాధితులను అడగగా.. కలెక్టర్‌కు ఇస్తే త్వరగా పరిష్కారమవుతుందని భావించి ఇక్కడ కూడా ఇస్తున్నామని తెలపడం విశేషం.

రేషన్ షాపు ఇప్పించాలి



మిర్యాలగూడ మండలం కొండ్రపోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఫర్తు నాయక్ తండాకు చెందిన వెంకన్నకు రెండు కాళ్లు లేవు. తనకు ఖాళీగా ఉన్న రేషన్ షాపును ఇప్పించాలని కలెక్టర్‌కు దరఖాస్తు ఇచ్చాడు.

– ధనావత్ వెంకన్న, కొండ్రపోల్

రేషన్‌కార్డు కోసం వచ్చా



మాడ్గులపల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కొండేటి ఎర్రయ్యకు రేషన్‌కార్డు లేదు. దీంతో ఆయనకు ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. ఐదేళ్ల నుంచి దరఖాస్తు ఇస్తున్న ఇప్పటి వరకు కార్డు మంజూరు కాలేదు. దీంతో ఆయన రేషన్‌కార్డు కోసం కలెక్టరేట్‌కు వచ్చాడు.

కొండేటి ఎర్రయ్య

భూ సమస్య పరిష్కరించాలి



భూ సమస్య పరిష్కారం కోసం ఈమె కలెక్టరేట్‌కు వచ్చింది. మండల స్థాయిలో గ్రీవెన్స్‌లో దరఖాస్తులు ఇచ్చారా అని కలెక్టర్ అడగ్గా తాను హైదరాబాద్‌లో ఉంటానని తనకు తెలియదని చెప్పింది.

భారతి

సమాచార బోర్డులపై అధికారుల పేర్లేవీ!

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డుల్లో ఎలాంటి సమాచారం లేకుండా ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం కింద ప్రజలకు వివిధ అంశాలపై సమాచారం తెలపాల్సిన తహసీల్దార్ కార్యాలయంలోనే బోర్డులపై వివరాలు లేకపోవడం విస్మయం కలిగిస్తోంది. కార్యాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులపై సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు కూడా లేకుండా పోయాయి. ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో వివిధ సమాచారాల కోసం కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు అధికారులు ఎవరు ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టం కింద ఏర్పాటు చేసిన బోర్డులపై అధికారులు పేర్లు రాయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



అడవిదేవులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో దర్శనమిస్తున్న ఖాళీ బోర్డు